క్లుప్తంగా

ఘనంగా ఉత్కళ్ దివస్



దేశభక్తుల చిత్రాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కవిటి: మండలంలోని పెద్ద ఎర్రగోవిందపుట్టుగ ఒరియా పాఠశాలలో ఉత్కళ్ దివస్ కార్యక్రమాన్ని హెచ్‌ఎం దేవదాస్ బెజ్జిపల్లి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్రం ఆవిర్భావంలో సేవలందించిన పలువురు దేశభక్తుల చిత్రాలతో కూడిన ప్లకార్డులను విద్యార్థులు ప్రదర్శించారు.

టెక్కలి కళాశాలలో దూర విద్యా పరీక్షలు

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నుంచి వేంకటేశ్వర యూనివర్సిటీ దూర విద్యా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వారి హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు లేదా గుర్తింపు కలిగిన కార్డుతో హాజరు కావాలని సూచించారు. అర గంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలన్నారు.

టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అజయ్‌కుమార్



టెక్కలి: టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పినకాన అజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాదులు పి.బాబూరావు, బి.గౌరీపతి, డి.వి.వివేకానంద, ఎస్.దివాకర్ పర్యవేక్షణలో అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఉపాధ్యక్షునిగా చంద్రశేఖర్ పట్నాయక్, కార్యదర్శిగా సంపతిరావు సూర్యరాజు, సహాయ కార్యదర్శిగా దాడి ధర్మారావును ఎన్నుకున్నారు.

నీటి తొట్టెల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

పలాస: పెదంచల గ్రామంలో నీటి తొట్టెల నిర్మాణానికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశువుల కోసం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో తొట్టెలను గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఎంపీడీవో వసంతకుమార్, పశువైద్య సహాయ సంచాలకులు చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరుకట్ల విఠల్ పాల్గొన్నారు. బొడ్డపాడులో నీటి తొట్టె నిర్మాణానికి తెలుగు యువత మండల అధ్యక్షుడు కిక్కర డిల్లీరావు శంకుస్థాపన చేశారు.

ముగిసిన శిక్షణ

కంచిలి: స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వార్షిక బడ్జెట్ లైవ్లీహుడ్ యాక్షన్ ప్లాన్‌పై యానిమేటర్లకు నాలుగు రోజులు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. వార్షిక బడ్జెట్ లైవ్లీహుడ్ యాక్షన్ ప్లాన్‌పైన ప్రతీ ఆరు సంఘాలకు ఒక యానిమేటర్ సర్వేలు చేయడం జరుగుతుందన్నారు. 1619 సంఘాలు ఈ బడ్జెట్ ప్రక్రియను పూర్తిచేయాలని శిక్షణలో సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం లప్పలనర్సమ్మ పాల్గొన్నారు.

రూ.5.48 కోట్ల ఆస్తి పన్ను వసూలు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూలు అయిందని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రైవేటు ఆస్తుల నుంచి 80.15 % పన్నులు రూ. 5.48 కోట్లు వసూలైనట్టు పేర్కొన్నారు. ఇది గత సంవత్సరం వసూళ్లతో పోల్చుకుంటే 10.50 శాతం ఎక్కువన్నారు. గత ఏడాది కంటే సుమారు రూ. రెండు కోట్లు అధికంగా వసూలైనట్టు పేర్కొన్నారు. మొదటి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ శతశాతం పన్నులను వసూలు చేయాలని తమ సిబ్బందిని నిర్దేశించడంతో సత్ఫలితాలు వచ్చినట్టు పేర్కొన్నారు.

హౌసింగ్ ప్రగతిపై సమీక్ష

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలోని హౌసింగ్ శాఖ పని విధానంపై స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తన కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి, కూటమి ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన బిల్లులు తదితర అంశాలపై ఆరా తీశారు. హౌసింగ్ ఈఈ నరసింగరావు, డీఈ వి.వి.సత్యవతి, మందస, వజ్రపుకొత్తూరు, పలాస రూరల్, అర్బన్ ఏఈలు దినేష్, సాయికిరణ్, మణికంఠ, రాజ్ మోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరికట్ల విఠల్‌రావు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు

ఇచ్ఛాపురం: నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిసారించినట్టు పట్టణ పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా ఇచ్ఛాపురం పట్టణంలోని ప్రధాన కూడలిలోని దుకాణాలు, గోడౌన్లలో సోమవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. పట్టణ ఎస్సై ముకుందరావు, సిబ్బంది ఉన్నారు.

కలసిరాని 'రబీ'!

- చెరువులకు నీరిస్తామన్న ప్రకటనతో సాగుకు సన్నద్ధమైన రైతులు
- గతంలో కంటే ఈ ఏడాది తగ్గిన విస్తీర్ణం
- చివరి దశలో నీరు లేక ఎండిన పంటలు



నందిగాం మండలం వల్లభరాయుడుపాడు సమీపంలో చెరువుల్లో ఉన్న చివరి నీటిని సైతం ఇంజన్లతో పొలాలకు మళ్లిస్తున్న దృశ్యం



టెక్కలి మండలం పోలవరం సమీపంలో నీరు లేక ఎడారిని తలపిస్తున్న వంశధార ఎడమ ప్రధాన కాలువ

టెక్కలి: రైతులను కూటమి సర్కార్ నిర్లక్ష్యం చేస్తోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదు. ఈ పరిస్థితిలో ఖరీఫ్‌లో పడిన ఆర్థిక ఇబ్బందుల నుంచి రబీ సీజన్‌లోనైన గట్టెక్కవచ్చుననే ఆశతో వరి సాగుకు సిద్ధమయ్యారు. రబీలో ఎటువంటి సాగునీరు ఇవ్వలేమని మొదట్లో వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు జిల్లా యంత్రాంగం తొలుత ప్రకటన చేసింది. ఆ తరువాత చెరువులను నింపడానికి నీటిని అందజేస్తామని చెప్పడంతో రైతులంతా ఉత్సాహంతో సాగుకు సిద్ధమయ్యారు. అయితే గత రబీతో పోల్చుకుంటే ఈ ఏడాది టెక్కలి నియోజకవర్గంలో అతి తక్కువగా వరి సాగు చేసినప్పటికీ రైతులకు మాత్రం నష్టాల బెడద తప్పలేదు. చివర్లో సాగు నీరు అందక రైతులు పంటను నష్టపోయారు.

టెక్కలి నియోజకవర్గంలో ఇలా..



నందిగాం మండలం జల్లపల్లి సమీపంలో ఎండిపోయిన పంట పొలాలు

టెక్కలి నియోజకవర్గంలో టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లో ఈ ఏడాది రబీ సీజన్‌లో సుమారు 3,555 ఎకరాల్లో వరిసాగు చేపట్టారు. గత ఏడాది సుమారు 12,250 ఎకరాల్లో సాగు చేశారు. గతం కంటే ఈ ఏడాది తక్కువగా వరి సాగు చేసినప్పటికీ ఒక వైపు వంశధార ఎడమ ప్రధాన కాలువ నుంచి సాగు నీరు రాకపోవడం.. మరో వైపు చెరువుల్లో ఉన్న నీరు చివరి బొట్టు వరకు వినియోగించినప్పటికీ ఆఖర్లో సాగునీరు అందకపోవడంతో పంట ఎండిపోయి రైతులు నష్టపోయారు.

దయనీయంగా మారింది



కూటమి ప్రభుత్వ హయాంలో వ్యవసాయం దయనీయంగా మారింది. ఖరీఫ్‌లో సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయలేకపోయారు. దళారీలదే రాజ్యంగా మారింది. రబీ సీజన్‌లో కొద్ది పాటి సాగుకు నీరు అందివ్వలేని దుస్థితిలో నాయకులు ఉన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి చేసిన సాయం పోల్చుకుంటే రైతులకే అర్థమవుతుంది. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులను ఇలా ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదు.

– కె.రామరాజు, వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షుడు, కోటబొమ్మాళి మండలం

రైతులకు ఇబ్బందులే..



వ్యవసాయంపై అవగాహన లేని నాయకులు అదే శాఖకు మంత్రి అయితే రైతులకు ఇబ్బందులు తప్పవు. రబీలో చెరువులను నింపడానికి నీరు ఇస్తామని మంత్రి అచ్చెన్నాయుడు చేసిన ప్రకటనతో రైతులు రబీకి సిద్ధమయ్యారు. ఇప్పుడు కనీసం సాగు నీరు లేకపోవడంతో కళ్ల ముంగిట పంటలు పశువుల మేతగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన మొదటి ఏడాదిలోనే వ్యవసాయం పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన పాలన ఇంకెలా ఉంటుందో అర్థమవుతోంది. తక్షణమే నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలి.

-ఎస్.శ్రీరామ్మూర్తి, ఎంపీపీ, నందిగాం

చింతామణి సంబరం



ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం.. కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారి సంబరాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపంగా భావించే గజముద్దను మేళతాళాలతో గ్రామవీధుల్లో ఊరేగించారు. యువత బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. -కవిటి

ఉద్యోగాలకు ఎంపిక



టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు పీపుల్ టెక్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. మెకానికల్ విభాగానికి చెందిన ఏడుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని.. ఏడాదికి రూ. మూడు లక్షల వేతనం వస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, మెకానికల్ హెచ్‌వోడీ పి.శ్రీహరి, టీపీవో ఎం.సంతోష్‌కుమార్ ఉన్నారు. -టెక్కలి

మొక్కలు నాటివేత



వేసవి వేడి తగ్గాలంటే ఎక్కువగా మొక్కలు నాటాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ అన్నారు. పలాస మండలం కాంట్రగడ గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వివిధ రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి భూకాలుష్యాన్ని నివారించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం.గురునాథరావు, లొడగల కామేశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్త కన్యాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. -పలాస

మున్సిపల్ కార్మికుల నిరసన



ఇచ్ఛాపురం: నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు



కాశీబుగ్గ: గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఇచ్ఛాపురం: ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్‌సోర్సింగ్ సర్వీసెస్ (ఆప్కాస్)ని ప్రభుత్వం రద్దు చేయవలసి వస్తే మున్సిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సీఐటీయూ ఆధ్వర్యం మస్టర్ కార్యాలయం ఆవరణలో ఆప్కాస్‌పై ప్రభుత్వం తీసుకొనున్న నిర్ణయంపై మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు సోమవారం నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో రమేష్ పట్నాయక్, మంగళ సత్తు, గంగాధర్‌రతో, డి.లక్ష్మణ్‌రెడ్డి, డి.డిల్లి పాల్గొన్నారు.

-కాశీబుగ్గ: మున్సిపల్ కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెయ్యిల గణపతిరావు, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎస్.వెంకటి, బి.కుర్మారావు, సీహెచ్ మురగస్, ఎం.రవి మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం శాశ్వత పనులలో శాశ్వత నియామకాలు ఉండాలన్నారు. అందుకే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

నాటుసారా తయారీని అరికట్టాలి



మాట్లాడుతున్న మల్లికార్జునరావు

పలాస: గ్రామాల్లో నాటుసారా తయారీ, అమ్మకాలను అరికట్టాలని.. అందుకు ప్రజలు సహకరించాలని పలాస ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.మల్లికార్జునరావు చెప్పారు. సవర రామక్రిష్ణాపురం, గోదావరిపురం, జగన్నాథపురం గ్రామాల్లో మంగళవాం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. సారా తయారీ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సభల్లో గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు సహస్ర ఘటాభిషేకం

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ ఆవరణలో సీతారామాలయం స్వర్ణోత్సవం సందర్భంగా బుధవారం సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. 1975వ సంవత్సరములో చైత్రశుద్ధ పంచమి నాడు ఆలయ ప్రాణప్రతిష్ట జరిగి 50 వసంతాలు పూర్తికానున్న సందర్భంగా విజయనగరం జిల్లా గుర్ల మండలం గొర్లెపేట క్షేత్రసాయి సుందర వనం నుంచి సుందరమహారాజ్ హాజరవుతారన్నారు.

ఉప సర్పంచ్ మృతికి సంతాపం



తెప్పల సావిత్రి (ఫైల్)

సోంపేట: గొల్లవూరు పంచాయతీ ఉప సర్పంచ్ తెప్పల సావిత్రి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమె మృతికి సర్పంచ్ పిన్నింటి ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు పిన్నింటి జాన్సీ సంతాపం తెలియజేశారు.

డీఈవోను తొలగించాలని డిమాండ్



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్యను తక్షణమే తొలగించాలని ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం టెక్కలి తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన తెలియజేశారు. అనంతరం ఉప తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కుప్పిలి మోడల్ స్కూల్‌లో పదో తరగతి పరీక్షల్లో మాస్‌కాపీయింగ్ జరిగిందంటూ ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారని మండిపడ్డారు. సంఘాల ప్రతినిధులు పి.అప్పారావు, కె.దాలయ్య, టి.బాబూరావు, పి.ధర్మారావు, జి.శ్రీనివాసరావు, వి.ఆదినారాయణ, బి.నారాయణరావు, జె.బాబురావు, ఎస్.సన్యాశిరావు, వైకుంఠరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం



టెక్కలి: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు టెక్కలి నియోజకవర్గంలోని టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, సంతబొమ్మాళి మండలాల్లో పార్టీ మండల కమిటీ నియామకాలు చేపట్టారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి..

టెక్కలి టౌన్..

ఉపాధ్యక్షులుగా పీత రమణబాబు, నూనెల సోమేష్, జనరల్ సెక్రటరీలుగా బమ్మిడి గురివినాయుడు, దాసరి భీష్మ(మదీన్), త్రినాథ్ గంతాయత్, చలపాకుల చంటి, కార్యదర్శులుగా ధవళకుశుడు, దుప్పల శ్రీను, ప్రసాద్ ప్రధాన్, నవీన్ బరోడా, గడప శ్యామలరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా దివ్వల పోలయ్య, సువ్వారి జగదీష్, ఎ.కరుణాకర్, వాకాడ లక్ష్మీనారాయణరెడ్డి, కూన కనకారావు, సత్తారు ఉగాది, బాదం కృష్ణ, బెహర కార్తీక్, పీత షణ్ముఖరావు, ఎం.సన్యాశిరాజు, రౌతుపురం మురళి, మెయ్యి శివరావు, నానుబోలు శ్రీను, తలగాన యర్రన్నాయుడు, సదాశివుని శివ, బొరిగి సోమేశ్వర్రావు, బిల్లి అప్పయ్య, చింతాడ తిరుపతిరావు, మేడివాక సంతోష్, తోగారావు సురేష్, దువ్వాడ రమేష్, పట్నాన మనోజ్ ఉన్నారు.

టెక్కలి మండలం..

టెక్కలి మండల ఉపాధ్యక్షులుగా రౌతు జయమోహన్, జనపాన తిరుమలరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా సంపతిరావు ఉమాపతి, పీత హేమలత, బసవల గోపాలరావు, పులిబంద జపాన్, కార్యదర్శులుగా దాసరి శ్రీరాములు, రట్టి బైరాగి, వాన తవిటయ్య, సంబాళ కృష్ణారావు, కొర్రాయి బాబురావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కూన కూర్మారావు, బడ్డ బలుసాకు, వంకల కృష్ణ, యర్ర శ్యామలరావు, కిల్లి రామారావు, బగాది లోకనాథం, కంబాళ్ల బాలకృష్ణ, జర్నాన నిమ్మారావు, బొంగు బైరాగి, వాన నారాయణరావు, దాసరి తిరుపతిరావు, బోరుభద్ర నాగేశ్వర్రావు, పేడాడ వినోద్‌కుమార్, గొల్లపల్లి తేజేశ్వర్రావు, కవిటి చిన్నబాబు, పోలాకి వీరవసంత్‌రావు, కుమ్మరి గణపతిరావు, పిట్ట నరేష్, పాలిన చంద్రయ్య, రేగు గాసయ్య, మక్క ఈశ్వర్రావు, గూన భానుమూర్తి, రోణంకి తవిటినాయుడు తదితరులను నియమించారు.

కోటబొమ్మాళి..

కోటబొమ్మాళి మండల ఉపాధ్యక్షులుగా రెడ్డి లక్ష్మణరావు, దుక్క రామకృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బొడ్డు చెంచులు, గురువెల్లి సూర్యప్రకాశ్, గొద్దు చిరంజీవి, కాళ్ల సంజీవరావు, కార్యదర్శులుగా వాన అసిరినాయుడు, హనుమంతు గోవిందరావు, తర్రా భాస్కరరావు, జీరు రామారావు, అంగ గున్నయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తర్రా గణపతి, పేడాడ ప్రసాదరావు, కొండాల సిమ్మయ్య, గురువెల్లి గోవిందరావు, బమ్మిడి నాగేశ్వర్రావు, మెట్ట శాంతారావు, సింగూరు వాసు, పూజారి సత్యం, గూట్ల లక్ష్మణరావు, వెలమల శాంతారావు, మక్క నారాయణరావు, నందిక అప్పలస్వామి, చల్లా సూర్యనారాయణ, సింగూరు నారాయణరావు, పైడి మోహన్‌రావు, కిల్లి రవికుమార్, బొమ్మాళి రాము, దేశెల్లి నారాయణరావు, బెలమర మహేష్, చల్లా లచ్చుమయ్య, కోత చిన్నారావు, ముద్ద రామ్‌దాస్, సింగారి నారాయణరావు, బానాల రవికుమార్, కరకవలస పున్నయ్య, బలగ సూర్యారావు, చుక్క లోకేష్ నియమితులయ్యారు.

నందిగాం మండలం..

నందిగాం: వైస్ ప్రెసిడెంట్లుగా బొమ్మాళి గున్నయ్య, పుష్యా సత్యం, జనరల్ సెక్రెటరీలుగా జీరు లక్ష్మణరెడ్డి, టొంప రామారావు, పోలాకి చిరంజీవులు, కణితి కేశవరావు, సెక్రటరీలుగా పొట్నూరు జోగారావు, బాలక ప్రభాకరరావు, పొందర గురునాథ్, పరశురాంపురం ప్రేమ, సలాన ఈశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పిట్ట శ్రీనివాసరావు, కొండాల కామరాజు, దట్టి అప్పారావు, కంచరాన జానీ, ఉప్పాడ వెంకటరావు, పైల ధర్మారావు, హనమంతు మాధవీలత, తమ్మినేని విజయ్, సనపల రమేష్, హనుమంతు గరుడయ్య, పినకాన తులసయ్య, ఆసపాన జనార్దన, పాము శ్రీరాములు, బంగారి రుక్మాంగధరావు, గున్న సంజీవరావు, గుమ్మడి భార్గవ్, బెండి కామేశ్వరరావు, లండ రామకృష్ణ, నడుపూరు బాలయ్య, ఈగల శిమ్మయ్య, అట్టాడ అప్పన్న, పూడి నారాయణ, బొంగి రాజు, దీర్ఘాశి కృష్ణారావు, సువ్వారు గోపి, రట్టి నాగరాజు, తమిరె షణ్ముఖరావు, పట్నాన రాము, బార్నాన బాలక్రిష్ణ, బుడ్డ జోగారావు, సూరారపు పోలయ్య, కొల్లి బాలక్రిష్ణ, పోలాకి ముకుందరావు, నీలాపు వెంకటరమణ, నందిగాం చిన్నబాబు, కూను ఆనందరావు, బెండి సన్యాశిరావు, పిట్ట రామారావు, పిన్నింటి అజిత్‌కుమార్, బొంగి డిల్లేశ్వరరావు, అంబోడి సురేష్, ప్రగడ ఖగేశ్వరరావు, కొత్తపల్లి మోహనరావు నియమితులయ్యారు.

సంతబొమ్మాళి మండలంలో..

సంతబొమ్మాళి: వైస్ ప్రెసిడెంట్లుగా అట్టాడ అప్పలనాయుడు, సురాడ వెంకటేష్, జనరల్ సెక్రటరీలుగా వాడరేవు రవి, పల్ల కామరాజు, శిమ్మ సోమేష్, గంట ఈశ్వరరావు కార్యదర్శులుగా.. బత్తిని ఫకీరు, సూరాడ జోగరావు, నీలాపు లింగరాజు, కారుణ్య నారోతం, తిప్పానా రమణ, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా.. చింతల అప్పలరాజు, జిన్ని ప్రకాష్, బొమ్మాళి లక్ష్మీనారాయణ, పంగ రామయ్య, కప్ప శశిభూషణరావు, అంగ అప్పారావు, గిన్ని ప్రకాష్, రెయ్యి ఆనంద్, జీరు రాంబాబు, పెద్దాపు శేఖర్, కర్రి సింహాచలం, దుక్క అప్పారావు, వై.లోకేశ్వరరావు, పుక్కళ్ల లక్ష్మణరావు, బుస్కల సీతారాం, తనకుల బాబూరావు, సుగ్గు శ్రీనివాస్‌రెడ్డి, మామిడి క్రిష్ణవేణి, మారపు శంకరరావు, జనపాన అప్పాలరాజు, కప్ప అప్పన్న, ముదడాన సింహాచలం, మల్లేసు, చావ్వకుల మెహనరావు, చింతాడ రామారావు, కర్రి లక్ష్మణరావు, మంకు సింహాచలం, తిప్పాన వసంతరెడ్డి, దున్న సాయికుమార్, కళింగపట్నం నాగరాజు, పంగ అప్పన్న, దుంప రాజేష్, ఉప్పాడ లోకనాథం, మండల నీలంబర్, గేదేల చిన్నారావు, కంబాల ఈశ్వర్‌రెడ్డిలను నియమించారు.

కాళింగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటా

- జెడ్పీ చైర్‌పర్సన్ విజయ



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విజయ

కవిటి: కాళింగ సామాజికవర్గం సంక్షేమానికి కట్టుబడి ఉంటానని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కవిటిలో కాళింగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ పి.లక్ష్మణరావు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అసంపూర్ణంగా నిలిచిపోయిన సంఘ భవన నిర్మాణానికి జెడ్పీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇంకా అవసరమైతే నిబంధనల మేరకు నిధులు కేటాయిస్తానన్నారు. కవిటి ఎంపీటీసీ సభ్యుడు పూడి నీలాచలం మండల పరిషత్ నుంచి సైతం కాళింగ సంక్షేమ సంఘ భవనానికి విద్యుత్ మోటార్, బోరు, ట్యాంక్ తదితర పనులకు రూ. 2 లక్షల నిధులు అందించనున్నట్టు వెల్లడించారు. సర్పంచ్ పూడి లక్ష్మణరావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వీర గున్నమ్మకు ఘన నివాళులు



వీరగున్నమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మందస: అఖిల భారత కిసాన్ మహాసభల రైతాంగ ఉద్యమానికి వీర గున్నమ్మ పోరాటమే స్ఫూర్తి అని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. గున్నమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని గుడారి రాజపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ గోపాల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూత్ ఫోరం కన్వీనర్ మడియ రామకృష్ణ గున్నమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ పాలకమండలి మాజీ సభ్యులు బత్తిన లక్ష్మణ్, పార్టీ మందస మండల యువజన అధ్యక్షులు దున్న హరికృష్ణ, జి.జగదీష్, దుంపల రామారావు, ధర్మారావు పాల్గొన్నారు. అలాగే రైతు సంఘాల ఆధ్వర్యంలో కూడా గురమ్మకు నివాళులర్పించారు. సీనియర్ రైతు నాయకులు వై.కేశవరావు, మార్పు ట్రస్ట్ అధ్యక్షులు మట్ట ఖగేశ్వరరావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ టి.అజయ్ కుమార్, కొబ్బరి రైతు సంఘం నాయకులు బి. లక్ష్మీనారాయణ ఉన్నారు.

వీడలేమంటూ..



టెక్కలిలోని పరీక్ష కేంద్రం వద్ద వీడ్కోలు చెప్పుకుంటూ..



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి కేంద్రంలో పరీక్ష రాసి వస్తూ..

వారంతా పదో తరగతి వరకూ కలిసి చదువుకున్నారు. పరీక్షలు ముగియడంతో చెప్పలేని బాధతో ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ నెల 17న ప్రారంభమైన పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజున విద్యార్థులంతా కేంద్రాల నుంచి బయటకు వస్తూనే తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. స్నేహితులను వదిలేస్తున్నామనే బాధతో కన్నీరు పెట్టుకుంటూ ఇంటిబాటపట్టారు.

–టెక్కలి / వజ్రపుకొత్తూరు రూరల్

వాహనం సీజ్

పలాస: మట్టి అక్రమ తరలింపుపై రెవెన్యూ అధికారులు నిఘా పెట్టారు. రాత్రి వేళల్లో పోలీసుల సహకారంతో ఆకస్మిక దాడులు చేస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి కంబిరిగాం జాతీయ రహదారి వద్ద అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ట్రిప్పరును పట్టుకున్నారు. పొలంలో మట్టినితవ్వి తీసుకొని వెళ్తుండగా ట్రిప్పర్‌ను పట్టుకొని సీజ్ చేశామని తహసీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి మంగళవారం తెలిపారు.